విశ్వసనీయతకు మారుపేరు వైఎస్సార్

వాడవాడలా ఘనంగా మహానేత జయంతి వేడుకలు



మంగళగిరి: కేక్ కట్ చేసి వేడుకల్లో పాల్గొన్న నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు తదితరులు



మంగళగిరి: నూతక్కిలో రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న పార్టీ రాష్ట్ర నాయకులు లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు

మంగళగిరి: విశ్వసనీయత అంటేనే మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి (డీవీఆర్), ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి వేమారెడ్డి, హనుమంతరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశానికే ఆదర్శంగా నిలిచిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్సార్ అని తెలిపారు. పేదలకు ఉచిత విద్య, వైద్యం అందించి ఆదుకున్న గొప్ప నాయకుడన్నారు. నేడు పేదలకు ఆరోగ్య శ్రీ సేవలను అందించలేని స్థితిలో టీడీపీ ప్రభుత్వం ఉందని విమర్శించారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజలకు సేవలందించి విశ్వసనీయతకు మారుపేరుగా నిలిచిన వైఎస్సార్ ప్రజల గుండెలలో ఎప్పటికీ నిలిచి ఉంటారన్నారు. ప్రతి పేదవాడు ఉచిత, వైద్యం అందించిన ఏకైక నాయకుడు వైఎస్సార్ అని చెప్పారు. అలాంటి పాలన మళ్లీ రాష్ట్ర ప్రజల కోసం అందించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కుతుందని తెలిపారు. టీడీపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ అంటూ మోసం చేసిందని మండిపడ్డారు. రానున్న ఎన్నికలలో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మంగళగిరి, తాడేపల్లి పట్టణ, రూరల్ కన్వీనర్లు ఆకురాతి రాజేష్, బుర్రముక్క వేణుగోపాల స్వామి రెడ్డి, నాలి వెంకటకృష్ణ, తాడిబోయిన శివగోపయ్య, పట్టణ మహిళ అధ్యక్షురాలు సంకె సునీత, జిల్లా కార్యదర్శి మల్లవరపు సుధారాణి, దరిశి విజయశ్రీ, సీనియర్ నాయకులు చిల్లపల్లి మోహనరావు, ఈపూరి ఆదామ్, షేక్ సుభాని, ఈపూరి ప్రేమ్‌కుమార్, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతక్కిలో మెగా రక్తదాన శిబిరం

నూతక్కి(మంగళగిరి): వైఎస్సార్ ప్రజల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన నాయకుడని రాష్ట్ర వైఎస్సార్ సీపీ నాయకుడు లేళ్ళ అప్పిరెడ్డి కొనియాడారు. నగర పరిధిలో నూతక్కిలో వైఎస్సార్ జయంతి సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వైఎస్సార్ పాలన తిరిగి రావాలంటే రాబోయే వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సీఎం అయ్యేలా అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, బాజీ గంగాధర్, ఎం.శేషగిరిరావు, సందీప్‌రెడ్డి, విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో...

నగర పరిధిలోని గ్రామాలలో వైఎస్సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేకులు కట్ చేశారు. స్వీట్లు పంచిపెట్టారు. నవులూరు, నిడమర్రు, ఆత్మకూరు. కాజ, చినకాకాని, యర్రబాలెం, నూతక్కి, రామచంద్రాపురం, పెదవడ్లపూడి, చినవడ్లపూడి, కురగల్లు, నీరుకొండ గ్రామాలలో స్థానిక నాయకులు వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మేడికొండూరులో...

మేడికొండూరు: మండలంలో పేరేచర్ల, గుండ్లపాలెంలో వైఎస్సార్ విగ్రహాలకు నాయకులు నివాళులర్పించారు. మండల అధ్యక్షుడు తాళ్లూరు వంశీకృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ సుభాని, ముత్యాల బాలస్వామి, గండికోట రసూల్, అబ్దుల్లా, కోక అర్జున్ రావు, కటికల దాసు, దయాకర్ పాల్గొన్నారు.

దుగ్గిరాలలో..

దుగ్గిరాల: వైఎస్సార్ అంటేనే సంక్షేమానికి, అభివృద్ధికి చిరునామా అని మంగళగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి అన్నారు. మంగళవారం దుగ్గిరాల మండల పరిధిలోని కె.ఆర్.కొండూరు, పెనుమూలి, శృంగారపురం గ్రామాలలో ఆయన వైఎస్సార్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వీట్స్ పంచారు. కార్యక్రమంలో దుగ్గిరాల జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి అరుణ, వైఎస్సార్‌సీపీ దుగ్గిరాల మండల అధ్యక్షులు తాడిబోయిన శివగోపయ్య, పి.సంసోనమ్మ, ఎంపీటీసీలు షేక్ షల్మా, షేక్ సుభాని, సర్పంచ్ ఉన్నం యూన్సీ, నాయకులు డి.వసంత రావు, ముత్తయ్య, కె.శ్రీనివాసరావు, శేషారెడ్డి, షేక్.మహబూబ్ సుభాని, షేక.అబ్దుల్ నజీర్, బి.శ్రీనివాస రెడ్డి, రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి

మంగళగిరి టౌన్: దేశంలోని అనేక రాష్ట్రాలలో ముఖ్యమంత్రులు వైఎస్ రాజశేఖర రెడ్డి అడుగుజాడల్లో నడుస్తున్నారని మంగళగిరి కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్‌సాగర్ అన్నారు. నగర పరిధిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయాల్లో మంగళవారం వైఎస్సార్ జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాలాభిషేకం చేశారు. నాయకులు కుర్ర పున్నారావు, దామర్ల వీర ప్రసాద్, కొరకంటి రత్తయ్య, రాధిక, మల్లవరపు దానియేలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి వైఎస్సార్



తాడేపల్లి రూరల్: వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వేమారెడ్డి తదితరులు



తాడేపల్లి రూరల్: గుడ్ షెపర్డ్ కాన్వెంట్‌లో పండ్లు పంపిణీ చేస్తున్న నాయకులు



కుంచనపల్లిలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ హనుమంతరావు, వేమారెడ్డి తదితరులు



తాడేపల్లి రూరల్: అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని వైఎస్సార్ జయంతి ఘనంగా నిర్వహించారు. కొత్తూరులో ఉన్న వైఎస్సార్ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షుడు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంగళగిరి సయన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి హాజరై వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. భారీ అన్న సంతర్పణ నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, రాష్ట్ర మైనార్టీ నాయకులు ఎం.గోరే, జావీద్, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముదిగొండ ప్రకాష్, నాయకులు చిలుకోటి మధు, బత్తుల దాసు, కిషోర్, రుక్మాంగరెడ్డి, మున్నంగి వివేకానంద రెడ్డి, గ్రామ పెద్దలు కళ్ళం రాజశేఖరరెడ్డి, ఎలీషా తదితరులు పాల్గొన్నారు. డోలాస్‌నగర్‌లో వేణుగోపాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి, బాబూ జగ్జీవన్‌రావు విగ్రహాలకు నివాళులర్పించారు. పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల ఎలీషా, పట్టణ ఎస్సీ సెల్ సెక్రటరీ ఎర్రగుండ్ల జాన్సన్, పార్టీ నాయకులు నాని, కె.ఎలీషా, యాకోబు, రెబ్బవరపు స్టాలిన్, దేవరాజు, జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

పండ్ల పంపిణీ....

గుడ్‌షెపర్డ్ కాన్వెంట్‌లో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిట్టిమళ్ల స్నేహసంధ్య, చిట్టిమళ్ల సుబ్బారావు, దర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు. క్రిస్టియన్‌పేట, కేఎల్‌రావు కాలనీ, మహానాడు, సీతానగరం, నులకపేట తదితర ప్రాంతాల్లోనూ వేడుకల్లో పలువర్గాల వారు పాల్గొన్నారు.

తాడేపల్లి రూరల్ పరిధిలో....

తాడేపల్లి రూరల్ పెనుమాక, ఉండవల్లిలో పార్టీ అధ్యక్షుడు మేకా శివారెడ్డి, మున్నంగి శ్రీధర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. రైతులతోపాటు పలు ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కుంచనపల్లిలో...

కుంచనపల్లి: కుంచనపల్లి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రూరల్ అధ్యక్షుడు అమరా నాగయ్య ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, మంగళగిర నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డిలు ఈ సందర్భంగా వైఎస్సార్, వీఎం రంగా విగ్రహాలకు నివాళులర్పించారు. పార్టీ కార్యాలయం వద్ద వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. కుంచనపల్లి పార్టీ అధ్యక్షుడు మిరియాల రాంబాబు, సాంబిరెడ్డి, ఎలీషా, పులగం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పలు గ్రామాలలో..

ప్రాతూరు, గుండిమెడ, చిర్రావూరు, మెల్లెంపూడి, ఇప్పటం, కొలనుకొండ గ్రామాల్లో పార్టీ స్థానిక అధ్యక్షుల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. గుండిమెడలో తాడేపల్లి రూరల్ మాజీ అధ్యక్షుడు పాటిబండ్ల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఇప్పటంలో రైతుల ఆధ్వర్యంలో జరిగిన వేడకుల్లో జేసీఎస్ మాజీ కన్వీనర్ మున్నంగి వివేకానందరెడ్డి, ప్రవీణ్, విష్ణు, వెంకటేశ్వరరావు, తులసీదాస్, బ్రహ్మానందరెడ్డి, సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు. చిర్రావూరు, మెల్లెంపూడి కొలనుకొండలో వేడుకలను వైభవంగా నిర్వహించారు.

తాడేపల్లి రూరల్: రానున్నది జగనన్న ప్రభుత్వమేనని కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని వైఎస్సార్‌సీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి అన్నారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని కేఎల్‌రావు కాలనీలో 19వ వార్డులో బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా వార్డుస్థాయి విస్తృత సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలను దారుణంగా మోసం చేశారని అన్నారు. హామీలపై ఎవరైనా ప్రశ్నిస్తే రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ కేసులతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా సాగిస్తున్న మోసపూరిత పాలనను వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలియజేయాలని సూచించారు. అధికారమే పరమావధిగా దారిన కనిపించిన వారందరితో చేతులు కలిపి నాడు అడ్డగోలు హామీలు ఇచ్చారని విమర్శించారు. కూటమి అధికారంలోకి వచ్చాక ప్రజలు ఎంతవరకు నష్టపోయారో తదితర వివరాలను తెలియజేసేందుకే రీ కాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం కూటమి ప్రభుత్వ మ్యానిఫెస్టో క్యూఆర్ కోడ్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ గుంటూరుజిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజు, సోషల్ మీడియా రాష్ట్ర నాయకులు మేకా వెంకట రామిరెడ్డి, వైఎస్సార్ సీపీ పట్టణ ఉపాధ్యక్షులు జీలగ పెదగాలయ్య, ప్రధాన కార్యదర్శి చిన్నబోతుల దుర్గారావు, స్నేహసంధ్య, మొహమ్మద్ సర్దార్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ మధు, సీనియర్ నాయకులు సుదర్శనరావు, తమ్మా రామిరెడ్డి, వెంకటరెడ్డి, తాడేపల్లి సోషల్ మీడియా కన్వీనర్ వికాస్, నియోజకవర్గ, పట్టణ, రూరల్, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిరస్మరణీయుడు వైఎస్సార్



ఫిరంగిపురం: సొలస బస్టాండ్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించిన తాడికొండ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, జెడ్పీటీసీ డి. కత్తిరేణమ్మ తదితరులు

● వాడవాడలా ఘనంగా
వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి

తాడికొండ: డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి భౌతికంగా మరణించినా ప్రతి పేదవాడి గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు (డైమండ్ బాబు) అన్నారు. వైఎస్సార్ 76వ జయంతిని పురస్కరించుకొని తాడికొండ, తుళ్ళూరు మండలాల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత లాం గ్రామంలో పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు దాసరి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ ఎన్టీఆర్ జిల్లా పార్లమెంటు పరిశీలకులు మోదుగుల వేణుగోపాలరెడ్డి, సమన్వయకర్త బాల వజ్రబాబు చేతుల మీదుగా పేదలకు చీరెలు, పండ్లు పంపిణీ చేశారు. తాడికొండ చింతచెట్టు సెంటర్, జెండా చెట్టు సెంటర్, బస్టాండ్ కూడలి వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముప్పాళ్ళ మనోహర్, నియోజకవర్గ రైతు విభాగం, మేధావుల ఫోరం అధ్యక్షులు మల్లంపాటి రాఘవరెడ్డి, ఆళ్ళ హనుమంతరావు, తాడికొండ, లాం గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సలీమ్, వంగా పోలారెడ్డి, జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు దానం వినోద్, ధూళిపాళ్ళ నాగేశ్వరరావు, మండల యువజన, మైనార్టీ, ఎస్సీ, బీసీ, విద్యార్థి విభాగం అధ్యక్షులు షేక్ అజీస్, షేక్ బాబావలి, గుంటి రఘువరన్, దమ్మాటి మోహనరావు, మల్లంపాటి చంద్రశేఖర్ రెడ్డి, మండల కార్యదర్శులు పులి రమేష్, ఇసుకపల్లి రమేష్, మున్నంగి వెంకటరెడ్డి, బుర్రా వెంకట శివారెడ్డి, రావూరి నరేష్, మీర్జావలి, సాదిక్, నాగార్జున రెడ్డి అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

తుళ్ళూరు మండలంలో.....

తుళ్ళూరు తులసీ థియేటర్, ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాల్ వద్ద జరిగిన కార్యక్రమంలో దిగంవత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేకును కత్తిరించి స్వీట్లు పంపిణీ చేశారు. రాయపూడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పేదలకు అన్నదానం నిర్వహించారు. మల్కాపురం గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మైనేని నాగమల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి బేతపూడి రాజేంద్ర, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు చుండు వెంకటరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు కంతేటి చిన వెంకటేశ్వర్లు, నియోజకర్గ మున్సిపల్ విభాగం అధ్యక్షుడు నాయుడు నాగేశ్వరరావు, కాకర్ల నాగేశ్వరరావు, నియోజకవర్గ జిల్లా నాయకులు కొప్పుల శేషగిరిరావు, మండల ఉపాధ్యక్షుడు కలపాల ప్రభుదాసు,మండల యువజన, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బెజ్జం రాంబాబు, పొన్నం సురేష్, మందడం శాఖమూరు, రాయపూడి, మల్కాపురం గ్రామ పార్టీ అధ్యక్షులు ఆలూరి శ్రీనివాసరావు, తుమ్మూరు వరప్రసాద రెడ్డి, షేక్ జానీ, పొన్నెం సురేష్, ఆరేపల్లి జోజి, డీజే శ్రీనివాసరావు, పుట్టి సుబ్బారావు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: పేదల పెన్నిధి వైఎస్సార్ అని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు(డైమండ్ బాబు) అన్నారు. మండల కేంద్రంలోని సొలస బస్టాండు సెంటర్లో డాక్టర్ వైఎస్సార్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచి వారికి అనేక పథకాలు అందించిన మహానేత వైఎస్సార్ అని చెప్పారు.

పలు గ్రామాల్లో కూడా...

మండలంలోని 113 తాళ్లూరు, వేమవరం, రేపూడి, హౌస్‌గణేష్, శిరంగిపాలెం, యర్రగుంట్లపాడు, తక్కెళ్లపాడు, నుదురుపాడు, మేరికపూడి, పొనుగుపాడు, మునగపాడు, బేతపూడి ,అల్లంవారిపాలెం గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు స్థానిక్ వైఎస్సార్ విగ్రహాలకు నివాళులు అర్పించారు. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ, పార్టీ మండల అధ్యక్షుడు మార్పుల శివరామిరెడ్డి, చిట్టా అంజిరెడ్డి, పెరికల చిన్నా, చేవూరి రామమోహన్ రెడ్డి, దాసరి మెల్కియా, డి.సురేష్, బద్దూరి శ్రీనివాసరెడ్డి, హేమలతారెడ్డి, బి.అంజిరెడ్డి, సాల్మన్, షేక్. మస్తాన్‌వలి, ఎస్, చిన్నప్ప, రాయప్ప, కె. ప్రవీణ్ రెడ్డి, కే. శ్రీనివాసరెడ్డి, వై. ఆశీర్వాదం, ఎస్. నాగరాజు, పి.జోసఫ్‌కుమార్, డి. నరేంద్రకుమార్, ఇజ్రాయిల్, వై.శ్రీకాంత్‌రెడ్డి, సయ్యద్ సైదులు, ఒంటేరు వెంకట్రావు, ఎం.శివకుమారి, పి.బాబు, నరసింహారెడ్డి, చల్లా నర్సిరెడ్డి, పి.కోటిరెడ్డి, పి.శ్రీనివాసరెడ్డి, ఎం.శ్రీనివాసరెడ్డి, తిరపతిరెడ్డి, నాగమణి, లింగారావు. జుబేర్, వెంకట్రావు, పాల్గొన్నారు.



ఫిరంగిపురం: వేమవరం గ్రామంలో...

క్లుప్తంగా

సిబ్బందికి శిక్షణ



ఫిరంగిపురం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం డిజిటల్ అసిస్టెంట్స్, ఇంజినీరింగ్ అసిస్టెంట్స్ , పంచాయతీ కార్యదర్శులు, ఏఎస్ఎంలకు ఆర్‌జీఎస్ఏ వంటి పలు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిషత్ ప్రత్యేకాధికారి వి.శంకర్ జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో పి.శివసుబ్రహ్మణ్యం, సీహెచ్ వెంకటేశ్వర్లు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎరువులు ఎక్కువ వాడితే అనర్థం



ఫిరంగిపురం: పంటలకు అధికంగా ఎరువులు వాడితే క్రిమికీటకాలు పెరిగి అనర్థం తప్పదని ఏవో వాసంతి అన్నారు. మండలంలోని మునగపాడు, మేరికపూడి గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ క్రిమికీటకాలను నియంత్రించేందుకు అజోస్పరిల్లమ్, పాస్‌ఫోబ్యాక్టీరియా లాంటి జీవసంబంధమైన ఎరువులు వాడుకోవాలన్నారు. ప్రకృతి వ్యవసాయం అధికారి కృష్ణవేణి, విస్తరణాధికారి సుబాని, రాంబాబు, సిద్దారావు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ అందజేత

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా స్వర సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీఈవో డాక్టర్ వెంకట్ వాటిని అందించారు. ప్రధానోపాధ్యాయుడు బట్టి సుధాకర్ మాట్లాడుతూ సుమారు రూ.15 వేల విలువ చేసే నోట్‌బుక్స్‌ను అందజేయడం అభినందనీయం అన్నారు. మండల విద్యాశాఖాధికారి-1 శాంతకుమారి, మండల విద్యాశాఖ అధికారి-2 నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు తాతిరెడ్డి, తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ ఏసమ్మ పాల్గొన్నారు.

పండ్ల తోటల పెంపకానికి సబ్సిడీ

దుగ్గిరాల: ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులకు వంద శాతం సబ్సిడీపై మామిడి మొక్కల పండ్ల తోట పెంపకం చేపడుతున్నట్లు మండల ఎంపీపీ షేక్ జబీన్ అన్నారు. మంగళవారం పెనుమూలి, చింతలపూడి, చిలువూరు, తుమ్మపూడి, శృంగారపురం, రేవేంద్రపాడు గ్రామాలలో 30 ఎకరాలలో పండ్ల మొక్కలు నాటారు, కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, చింతలపూడి సర్పంచ్ రామకృష్ణ, ఈవో మణికంఠ, ఏపీవో మధుబాల పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతిపత్రం



మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలోని తెనాలి రోడ్డు విస్తరణలో ఆ రహదారిలోని ముస్లింల బరియల్ గ్రౌండ్ నుంచి స్థల సేకరణ చేయాలనే ఎంటీఎంసీ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని నగరపాలక సంస్థ కార్యాలయంలో మంగళవారం కమిషనర్ అలీంబాషాకు మాజీ కౌన్సిలర్ షేక్ మొహమ్మద్ రఫీ తదితరులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ముస్లిం యూత్ ప్రతినిధులు తస్లీమ్ బాషా, సయ్యద్ ఖాదరి, మటన్ బాజీ, ఆసిఫ్, ఫారుఖ్, పఠాన్ బాజీ పాల్గొన్నారు.

విత్తన శుద్ధి తప్పనిసరి



వడ్డమాను(తాడికొండ): రైతులు పొలంలో విత్తనాలు నాటే ముందు శుద్ధి చేయడం ద్వారా చీడపీడల నుంచి రక్షణ పొందవచ్చని తుళ్ళూరు మండల వ్యవసాయాధికారిణి పి. సంధ్యారాణి అన్నారు. మంగళవారం పెదపరిమి, వడ్డమాను గ్రామాల్లో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నేడు దుగ్గిరాలలో ర్యాలీ

దుగ్గిరాల: సార్వత్రిక సమ్మెలో భాగంగా దుగ్గిరాలలో బుధారం ర్యాలీ నిర్వహించనున్నారు. దుగ్గిరాలలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో కార్మిక నాయకులు జెట్టి బాలరాజు మాట్లాడుతూ నేడు ఉదయం 10 గంటలకు గ్యాస్ కంపెనీ నుంచి ప్రదర్శన ర్యాలీ మండల పరిషత్ కార్యాలయం వరకు ఉంటుందన్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మంగళగిరి టౌన్ : బుధవారం నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో భవన నిర్మాణరంగ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు వీవీ జవహర్‌లాల్ అన్నారు. మంగళగిరిలోని సీఐటీయూ కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యుల విస్తృత స్థాయి సమావేశం టి. శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్‌లాల్ మాట్లాడారు. నాయకులు జె.వి. రాఘవులు, ఎం. శివారెడ్డి, సీహెచ్ సత్యనారాయణ, పాగోలు శంకరరావు, కె. ఏసు, మేస్త్రీలు నారయ్య, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

బుధవారం జరగనున్న సార్వత్రిక సమ్మెలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. మంగళగిరి పట్టణ పరిధిలోని అర్బన్ హెల్త్ సెంటర్లలో మంగళవారం పట్టణ కార్యదర్శి ఎం. బాలాజీ ఆధ్వర్యంలో నోటీసులు అందజేశారు. నాయకులు శ్రీరాములు, ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు పి.కుమారి, ఎస్.భాగ్యలక్ష్మి, షేక్ నసీమా, మహాలక్ష్మి, స్వర్ణలత, కె. భారతి పాల్గొన్నారు.

పండ్లతోటలతో అధిక లాభాలు

ఫిరంగిపురం: పండ్లతోటల పెంపకంతో అధిక లాభాలు పొందవచ్చని ఉపాధి హామీ పథకం పీడీ వి.శంకర్ అన్నారు. మండలంలోని 113తాళ్లూరు గ్రామంలో పండ్లతోటల పెంపకంలో భాగంగా షేక్ గాలీబ్‌కు మామిడి మొక్కలు అందజేశారు. ఓ మొక్కను నాటారు. పండ్ల తోటల పెంపకం ద్వారా కలిగే లాభాలు గురించి వివరించారు. కార్యక్రమంలో ఎండీవో శివసుబ్రహ్మణ్యం, ఏపీవో కిరణ్మయి, టీవీజీ కృష్ణ, డి.సీతారామయ్య, ఎ.శంకరరావు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కార్మికుల విషయంలో అలసత్వం తగదు

తాడేపల్లి రూరల్ : ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల విషయంలో ప్రభుత్వం అలసత్వం వహిస్తోందని సీఐటీయూ తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు అన్నారు. మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు కొర్రపాటి ఆదినారాయణ, కూరపాటి స్టీవెన్‌లతో కలిసి సందర్శించి మద్దతు తెలియజేశారు. కార్యక్రమంలో కార్మికులు సుభాని, నాగేశ్వరరావు, దేవరాజు, ఆశీర్వాదం, గురవయ్య, ఇమాంబి, రమణమ్మ, సారమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనరేటివ్ ఏఐ, డీప్ లెర్నింగ్‌పై సదస్సు

తాడేపల్లి రూరల్ : తాడేపల్లి రూరల్‌పరిధిలోని వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీలో జనరేటివ్ ఏఐ, డీప్ లెర్నింగ్‌పై అవగాహన సదస్సును మంగళవారం ప్రారంభించారు. స్కిల్ డెవలప్‌మెంట్ డీన్ డాక్టర్ ఎ. శ్రీనాథ్ మాట్లాడుతూ ఈ సదస్సు నాలుగు రోజులు నిర్వహించనున్నామని తెలిపారు. ఇన్ఫోసిస్ సాంకేతిక నిపుణులు అమల్ సలీలన్, ఎంకే అబిద్ తరగతులకు నాయకత్వం వహిస్తున్నారని తెలిపారు. వైస్ చాన్సలర్ డాక్టర్ జి.పి.ఎస్. వర్మ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాత సుఖీభవకు దరఖాస్తు చేసుకోండి

దుగ్గిరాల: రైతులందరూ అన్నదాత సుఖీభవ కోసం జూలై 10వ తేదీలోపు రైతు సేవా కేంద్రాలలో పేర్లు నమోదు చేసుకోవాలని ఏవో ఆర్. విజయ బాబు తెలిపారు. కంతం రాజుకొండూరు గ్రామంలో పోలం పిలుస్తోంది మంగళవారం నిర్వహించారు. పలు అంశాలపై రైతులకు ఆయన అవగాహన కల్పించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

తాడికొండ: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ కె. శ్రీనివాసులు అన్నారు. మంగళవారం తాడికొండ మండలం మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వినియోగంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు.

కార్మికుల వేతనాలు పెంచాలి

తాడేపల్లి రూరల్ : మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులకు జీవో నెంబరు 36 ప్రకారం జీతాలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని వడ్డేశ్వరంలోని ప్రజా సంఘాల కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.